ఈనాడు
కృష్ణా
శనివారం 17 డిసెంబరు 2016 16 పేజీలు

**క్రీడా సంరంభం**



ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్-2016 టోర్నీ మ్యాచ్‌లు శుక్రవారం కానూరు కేసీపీ సిద్ధార్థ పాఠశాలలో ప్రారంభించిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జేసీ గంధం చంద్రుడు. చిత్రంలో కృష్ణా జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యల్లారావు, ఈనాడు విజయవాడ యూనిట్ సారథి జీఆర్‌సీ శేఖర్, స్కూల్ ప్రిన్సిపల్ కె.భావనారాయణ

# మేము సైతం..!



**ఈనాడు - మచిలీపట్నం**

- నగదురహిత లావాదేవీలపై ప్రజల్లో అవగాహన
- 12 వేల మందితో గ్రామాల్లో విస్తృతంగా చైతన్యం
- 2.5 లక్షల మందిని మార్చేందుకు ప్రణాళిక
- స్వయం సహాయక సంఘాల మహిళల చొరవ

**పొ**దుపు బాట పట్టి ఆదర్శంగా నిలిచిన డ్వాక్రా మహిళలు.. నేడు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. పెద్ద నోట్ల రద్దుతో నగదు కష్టాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమానికి నడుంబిగించారు నోట్ల కష్టాలను తీర్చేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. తప్పనిసరిగా నగదురహితంగా మారాల్సిన అవసరం, వాటి ప్రయోజనాలను వివరిస్తూ పల్లెల్లో చైతన్యం తెస్తున్నారు. సమాజంలో మార్పు తెచ్చే బృహత్కార్యంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే శిక్షణ పొంది బృందాలుగా విడిపోయి గ్రామీణుల్లో అవగాహన కల్పిస్తూ.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేలా మార్పు తెస్తున్నారు. తొలి దశ కింద మరో 25 రోజుల్లో జిల్లా వ్యాప్తంగా రెండున్నర లక్షల మందిని డిజిటల్ లావాదేవీలకు అలవాటు చేసేలా తయారు చేయనున్నారు. గత ఆరు రోజులుగా ఇదే పనిలో నిమగ్నమయ్యారు.

## భారీ లక్ష్యంతో ముందుకు..

వీలైనంత వరకు తక్కువ నగదును వినియోగించమని ప్రధానమంత్రి మోదీ తరచూ చెబుతున్నారు. డబ్బు కోసం బారులు తీరిన వరుసల్లో నిలబడి ఇబ్బందులు పడొద్దని సూచిస్తున్నారు. ఇందుకు తప్పనిసరిగా నగదురహితంగా మారాల్సిన పరిస్థితులు వచ్చాయి. మొదట్లో కొద్దిగా కష్టమైనా, ఇదే మేలని రాష్ట్ర ప్రభుత్వం భావించి.. ఈ దిశగా గ్రామీణులు, మహిళలను కూడా చైతన్యవంతులను చేసి వినియోగించేలా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా డ్వాక్రా మహిళల తోడ్పాటును ఈ ఉద్యమం విజయవంతానికి తీసుకుంటోంది. ఇప్పటికే మండల స్థాయిలో ఏపీఎంలకు శిక్షణ ఇచ్చారు. వీరు తిరిగి సంఘాల్లోని ఎంపిక చేసిన కొందరికి తర్ఫీదు ఇచ్చారు. ఇలా పంచాయతీకి ఒకరు, పెద్ద వాటికి అయితే ఇద్దరు చొప్పున సుశిక్షితులైన వారిని తయారు చేశారు.

జిల్లా వ్యాప్తంగా 1,200 మంది నగదు రహిత లావాదేవీలపై శిక్షణ పొందారు. జిల్లా వ్యాప్తంగా 57 వేల సంఘాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 5.85 లక్షల మంది సభ్యులుగా

(మిగతా 2వ పేజీలో)



# 6.71 లక్షల మందికి రూపే కార్డులు

- కొత్తగా 1251 స్వైపింగ్ యంత్రాల జారీ
- రేషన్ లావాదేవీల్లో కృష్ణా జిల్లా అగ్రస్థానం
- 'ఈనాడు' ముఖాముఖిలో ఎల్‌డీఎం వెంకటేశ్వరరెడ్డి

JOHNSON
Not just tiles, Lifestyles.
జాన్సన్ టైల్స్
వాల్, ఫ్లోర్ & విట్రిఫైడ్ టైల్స్
సిద్ధార్థ టైల్స్ అండ్ శానిటరీ
విజయవాడ: 8008118824
9177824534
9849516506
ముదినేపల్లి: 7093323026

**ఈనాడు, అమరావతి**

**న**గదు రహిత లావాదేవీలు పూర్తిస్థాయిలో అమలు జరిగేలా చూసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు కృష్ణా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్(ఎల్‌డీఎం) జి.వెంకటేశ్వరరెడ్డి వెల్లడించారు. స్వైపింగ్ యంత్రాలతో పాటు ఆధార్ నంబర్‌ను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేయడం ద్వారా లావాదేవీలు జరిగేలా చూస్తున్నామని, జన్‌ధన్ ఖాతాదారులందరికీ రూపే కార్డులను అందజేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న చిల్లర సమస్యలు త్వరలోనే పూర్తిగా సమసిపోయేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ నెల నుంచి రేషన్ సరకులకు చెల్లించాల్సిన మొత్తాలను నగదు రహితంగా చాలావరకు చేపట్టామన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలపై దృష్టిసారించి సరైన అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తెస్తున్నామని చెప్పారు. పెద్దనోట్ల రద్దు తర్వాత పరిణామాలు, చేపడుతున్న ప్రత్యేక చర్యల గురించి వెంకటేశ్వరరెడ్డి 'ఈనాడు' ముఖాముఖిలో వివరించారు.



వెంకటేశ్వరరెడ్డి

ప్రశ్న: స్వైపింగ్ యంత్రాల కొరత వల్ల కార్డు లావాదేవీలకు ఆటంకం కలుగుతోంది. పరిష్కారానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు.?

ఎల్‌డీఎం: స్వైపింగ్ యంత్రాలను కొత్తగా (మిగతా 2వ పేజీలో)

## ఆక్వా ఉత్పత్తుల్లో అగ్రగామిగా నిలపాలి

**విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే:** జిల్లాను ఆక్వా ఉత్పత్తుల్లో అగ్రగామిగా నిలపడానికి అధికారుల తగు చర్యలు చేపట్టాలని కలెక్టరు బాబు సూచించారు. జిల్లాలో 8.50 లక్షల టన్నుల ఆక్వా ఉత్పత్తులకు, ఇప్పటికే 6.30 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయి చేపల చెరువుల అనుమతి కమిటీ సమావేశాన్ని నగరంలోని తమ విడిది కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. 13 మండలాల్లోని 142 మంది రైతులు 1426 ఎకరాలను చేపల చెరువులుగా మార్చేందుకు దరఖాస్తు చేయగా, కమిటీ ఆమోదం తెలిపింది. చేపల చెరువుల కోసం రైతులు ఆటోక్యాడ్ మ్యాప్‌లను అందజేసిన రైతుల దరఖాస్తులను ఈనెల 19వ తేదీలోగా పరిష్కరించాలని ఆదేశించారు. గతంలో చేపల చెరువులు తవ్వి, అనుమతులు పొందని వారు, రిజిస్ట్రేషను నిమిత్తం ఈనెల 30 వ తేదీలోగా దరఖాస్తులను అందజేయాలన్నారు. కమిటీ సమావేశంలో జేసీ గంధం చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



Sale at: VIJAYAWADA: MG Road, Next to Fortune Murali Hotel, Ph: 0866-6646666 VISAKHAPATNAM: V Square, Dwarakanagar, Ph: 0891-6633336 RAJAMAHENDRAVARAM : Pushkar Ghat Road, Ph: 0883-6656666